ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 03.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. SLBC టన్నెల్ ప్రాజెక్టును ఖచ్చితంగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

2. రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ నిధులతో చేపట్టిన 80 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

3. రంగారెడ్డి జిల్లాలో ఈ ఉదయం జరిగిన ప్రమాదంలో 19 మంది మరణించగా.. 20 మందికి పైగా గాయపడ్డారు.

4. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో అక్కడక్కడ ఈరోజు , రేపు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

సర్వే:

SLBC టన్నెల్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్య తండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, ఈ ఏడాది చివరిలోగా సమస్యలు పరిష్కరించే బాధ్యత తమ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లిలో హెలీ మాగ్నేటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్ ను , అధునాతన పరికరాలను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఏరియల్ వ్యూ ద్వారా సర్వేను పరిశీలించారు. అనంతరం మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పలువురు శాసన సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ, SLBC సొరంగం తవ్వకం పనుల పునరుద్ధరణలో భాగంగా ఈ రోజు 'మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే ' ప్రారంభించినట్లు చెప్పారు. నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (NGRI) శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేను హెలికాప్టర్ కు అమర్చిన స్పెషల్ ట్రాన్స్ మీటర్ సహాయంతో నిర్వహిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్త యితేసే నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందనీ, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 30 TMC ల నీటి తరలింపునకు చేపట్టిన ఈ ప్రాజెక్టును గత BRS ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. భూమిలో 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటా సేకరించేందుకు ఈ హైటెక్ సర్వే పద్ధతితో షీర్‌జోన్‌లు , నీటి ప్రవాహాలను గుర్తించనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

MSL, PTC నాగర్‌కర్నూల్ జిల్లా

కిషన్ రెడ్డి

బీజేపీ నేత్రుత్వంలోని కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యత ఎవరూ ఇవ్వడం లేదని.. బీసీ ప్రధానమంత్రి, బీసీ ముఖ్యమంత్రులను చేసిన ఘనత తమకే దక్కుతుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈరోజు మీడియాతో చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన

మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని సుమారు 80 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు వివిధ స్థాయిల్లో జరుగుతున్నాయని అన్నారు. మెట్రో మూడో ఫేజ్ కి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ తీసుకుంటే.. మెట్రో త్వరగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొందని బీజేపీకే విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలతో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసీఆర్, కవిత అంశం కుటుంబ విభేదాలే అని తోసిపుచ్చారు.

MSN

రోడ్డు ప్రమాదాలు- సమీక్ష

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రవాణాశాఖ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో మంత్రి రవాణాశాఖ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాల స్పీడ్ లాకులు ఉల్లంఘిస్తే మూడు రెట్ల జరిమానా విధించాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా నిరంతరం కార్యాచరణ ఉండాలని అన్నారు. డీటీసీలు, ఆర్టీవోలు ఇతర రవాణా అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. ప్రధానంగా స్కూల్ బస్సులు, హైర్ బస్సుల ఫిట్ నెస్, ట్రక్కులు, టిప్పర్లు, లారీల ఫిట్ నెస్, పర్మిట్లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

PN

మహేష్ కుమార్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా అన్ని స్థాయిల నాయకులు, బాధ్యులు పనిచేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన ఉపఎన్నికల సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎన్నికల వ్యూహాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఓటర్లలోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

PN

సిరిసిల్ల కలెక్టర్

రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే పత్తి అమ్మడం ద్వారా మద్దతు ధరను పొందాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. వేములవాడ నాంపల్లిలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా కిసాన్ కపాస్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఆ సమయానికి పత్తిని తీసుకురావాలని సూచించారు. దీనివల్ల కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షించాల్సిన అవస్థలు ఉండవని చెప్పారు.

SOUND BYTE- కలెక్టర్

పీటీసీ సిరిసిల్ల

ప్రమాదం:

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఈరోజు ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో 19 మంది మరణించారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన కంకర టిప్పర్ అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కంకర రాళ్ళ మధ్య ప్రయాణీకులు కూరుకుపోవటంతో JCB ల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్ కు తరలించారు. మరోవైపు బస్సు ప్రమాదం పై సమాచారం కోసం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వం కంట్రోలు రూమ్ ను 912919545 , 9440854433 నెంబర్లతో ఏర్పాటు చేసింది.

ఈ ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుల్లో పది మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నట్లు గుర్తించారు. ప్రమాద విషయం తెలియగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడి సహాయక చర్యలు వేగంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. కాగా, ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వంపై విచారణకు ఆదేశించింది.

ఎంఎస్ఎల్, డెస్క్

పరిహారం

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. అలాగే గాయపడ్డవారికి ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున అందించనున్నట్లు మంత్రులు తెలియజేశారు. మరోవైపు కేంద్రప్రభుత్వం కూడా మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి 2 లక్షల

రూపాయల చొప్పున, గాయపడ్డ వారికి 50 వేల రూపాయల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.

DESK

గడ్డం ప్రసాద్

హైదరాబాద్-బీజాపూర్ హైవేలో పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు వీలైనంత తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు.

PN

వాతావరణం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాలతో పాటు 17 జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

PN

బంద్

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కళాశాలల బందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలో ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ కొనసాగిస్తున్నారు.

ఆసిఫాబాద్